ప్రైవేటు భాగస్వామ్యం అంటూ వైద్య కళాశాలల్ని అమ్మేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం:ఏఐఎస్ఎఫ్

వార్త మెయిన్‌లో.....



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 12 మార్చి, 2025 8 పేజీలు

పర్యాటక ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో చేపడుతున్న పర్యాటక ప్రాజెక్టులను త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, వాటికి సంబంధించిన రహదారుల నిర్మాణం, పర్యాటక ప్రాజెక్టులకు భూమి కేటాయింపు, ఒక జిల్లా ఒక పర్యాటక ప్రాజెక్టు కింద జిల్లాలో చేపట్టబోయే వివిధ ప్రాజెక్టులు, హార్స్లీ హిల్స్ లో చేపట్టబోయే టెంట్ సిటీ ప్రాజెక్టు, అన్నమాచార్యుల వారి గురించి, అన్నమాచార్య కీర్తనలను ప్రచారం చేయడం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్కు వివరించారు. అన్నమాచార్యులు వారి కీర్తనలను ప్రచారం చేసేందుకు టిటిడి వారితో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని జిల్లా పర్యాటకశాఖ అధికారిని ఆదేశించారు. హార్సిలీ హిల్స్లో నిర్మించబోతున్న టెంట్ సిటి పై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని జిల్లా పర్యాటకశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా డిఎఫ్ఓ, పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, రాయచోటి, మదనపల్లె, బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రభుత్వ నిబంధనలకు లోబడే.. గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు హెచ్చరికలు జారీచేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో జేసీ అదితి సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పేదలకు వంటగ్యాస్ భారం కాకుండా.. దీపం-2 పథకం ద్వారా.. వంట గ్యాస్ సిలిండర్ ధర మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తూ.. సంవత్సరానికి 3 సిలిండర్లను ఉచితంగా అందిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ సరఫరా ఎలా జరుగుతోందన్న విషయమై.. ఇవీఆర్ఎస్ సర్వే నిర్వహిస్తోందన్నారు. అయితే.. జిల్లాలో గ్యాస్ సరఫరాపై ప్రభుత్వానికి వినియోగదారుల నుండి అసంతృప్తి కరమైన సందేశాలు అందడం జరిగిందన్నారు. గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్లను ఇంటికి సరఫరా చేసే సమయంలో డెలివరీ బాయ్స్ అదనపు ఛార్జీలను వినియోగదారుల నుండి వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు అందడంపై మొత్తాన్ని.. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా పరిగణించడంతో వెంటనే.. క్షేత్ర స్థాయిలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు ద్వారా విచారించడం జరిగిందన్నారు. జిల్లాలో.. అదనపు చార్జీల వసూళ్లకు పాల్పడుతున్న 15 ఏజెన్సీలకు ఇప్పటికే నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. వారినుండి సంజాయిసీలను కూడా స్వీకరించడం జరుగుతోందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే గ్యాస్ ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఎస్ఓ రెడ్డి చంద్రిక, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

వైవీయు రిజిస్ట్రార్ ఆచార్య పుత్త పద్మ

విశాలాంధ్ర-కడప వైవీయూ : దేశాభివృద్ధిలో మహిళలు చాలా కీలక పాత్ర పోషిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని నేటితరం విద్యార్థులు రాణించాలని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ పిలుపునిచ్చారు. వైవీయూలోని తాళ్లపాక అన్నమాచార్య సేనేట్ హాల్లో వై వి యు ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' ఎక్సెలరేట్ యాక్షన్ అనే థీమ్ తో మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి సభకు అధ్యక్షత వహించగా గౌరవ అతిథిగా హాజరైన ఆచార్య పద్మా మాట్లాడుతూ పురుషులతో సమానంగా సమర్థవంతంగా పనిచేస్తున్న మహిళలందరినీ ప్రొ.పద్మ అభినందించారు. మహిళలు తమ ఆకాంక్షల మేరకు సమానత్వం కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో మహిళలు రాణించలేని రంగం అంటూ లేదని తెలిపారు. గౌరవ అతిథి ఆంధ్ర ప్రదేశ్ సంగీతనృత్య అకాడెమీ సభ్యురాలు, సుమాంజలి కూచిపూడి నాట్యాలయ ప్రిన్సిపాల్ డాక్టర్ కోడూరు సుమన శ్రీ మాట్లాడుతూ కవయత్రి మొల్ల, సావిత్రీబాయి పూలేలను స్మరించుకునే రోజు ఇది. మహిళలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేం దుకు సిద్ధంగా ఉండాలన్నారు. నేటి

2

ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలోని వాహనదారులందరూ బాధ్యతగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇది కేవలం చట్టపరమైన అవసరం మాత్రమే కాదు, ఇది రోడ్డు భద్రతకు, మీ వ్యక్తిగత భద్రతకు కూడా చాలా ముఖ్యమని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ప్రజలకు

2

ఇంటి పన్ను అందరూ చెల్లించాలి

జిల్లా పంచాయతీ అధికారిణి

విశాలాంధ్ర -మైలవరం : అందరు ఇంటి పన్ను బాధ్యతగా చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారి ణి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఉదయం

2

దుగ్గనపల్లి రైతుకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : గత వారం రోజుల క్రితం దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల వస్తున్నటువంటి దుమ్ము వల్ల మిరప పంట పూర్తిగా చెడిపోయి పొలంలోని ఆత్మహత్య చేసుకున్న దుగ్గనపల్లి రైతు చీపాటి మోషకు 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి మూలే వెంకటసుబ్బారెడ్డి,ప్రసాదులు దాల్మియా యాజమాన్యం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని వివేకానంద కళాశాల యందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాల్మియా పరిశ్రమ వల్ల నవాబుపేట, దుగ్గనపల్లె చుట్టుపక్కల గ్రామాలలోని రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలిపారు. అయితే దాల్మియా పరిశ్రమ నుంచి వెలువడే దుమ్ము ధూళి అంతా కూడా గ్రామాలలోని పంట పొలాలలో పడి పంట నష్టం జరుగుతోందని తెలిపారు. చేతికొచ్చిన పంట గిట్టుబాటు ధర లేకపోవడంతో, దుమ్ము ధూళి పడిన పంటను ఎవరు కొనుగోలు చేయకపోవడంతో రైతు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతాంగం ఇబ్బందులు పడుతూ ఉంటే పరిశ్రమ విస్తరణ కోసం ప్రభుత్వ అనుమతులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని అన్నారు.అందులో భాగంగా అక్కడి రైతాంగాన్ని ప్రజలను విచారణ జరిపి చర్యలు తీసుకోవాలే తప్ప ఏకపక్షంగా ప్రజాభిప్రాయ సేకరణ జరపడం సరైన పద్ధతి కాదన్నారు.రైతుల ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వారికి మరొక చోట భూములు, ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత దాల్మియా యాజమాన్యంపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం కూడా ఆ రకమైన చర్యలు తీసుకునే విధంగా పరిశ్రమ యాజమాన్యంపై ఒత్తిడి తేవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 27వ తారీఖున జరిగే ప్రజాభిప్రాయ సేకరణను దుగ్గనపల్లె,నవాపేట రైతాంగం తో పాటు ప్రజలను కలుపుకొని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వెంకటరమణ, మధు,నారాయణ, శ్రీనివాసులు, రంగనాయకులు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

గాలి వల్ల క్షయవ్యాధి వ్యాప్తి చెందుతుంది

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : క్షయవ్యాధి గ్రస్తుడు తుమ్మిన, దగ్గిన గాలి వల్ల క్షయవ్యాప్తి చెందుతుందని క్షయవ్యాధి అధికారి హరి పేర్కొన్నారు. మం గళవారం కోనంపేట గ్రామం జాంద్రపల్లె జడ్పీహైస్కూల్లో క్షయవ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయవ్యాధి అధికారి హరి మాట్లాడుతూ రెండువారాల నుంచి దగ్గు, జ్వరం రావడం, దగ్గినపుడు గల్లలో రక్తం పడటం, ఆకలితగ్గడం, ఎద రొమ్ముల్లో నొప్పిరావడం వంటి లక్షణాలు ఉన్న వెంటనే అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని ఆయన సూచించారు. క్షయవ్యాధి గ్రస్తునికి పౌష్టిక ఆహారం కోసం ప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయలు ఇస్తుందని అందులో మందులు కూడా ఉచితంగా అందిస్తోందని అంతేకాకుండా ప్రభుత్వం 6 నెలలకు సంబంధించిన మందులు ఉచితంగా అందిస్తుందన్నారు. క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామక్రిష్ణ, సీహెచ్ రవీంద్ర, సిహెచ్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు వెంకటక్రిష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

టిబి రోగులకు పోషకాహారం అందించిన డాక్టర్ బ్రహ్మకుమారి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు:ప్రధాన మంత్రి నిక్షయ పోషణ మిత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైల్వేకోడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అన్నమయ్య జిల్లా డిటిసిఒ అధికారిణి డాక్టర్ శైలజ ఆదేశాలమేరకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె బ్రహ్మకుమారి గల్లా ఆసుపత్రి కి చెందిన డాక్టర్ ఖలీద్ అహమ్మద్ సహకారంతో గవర్నమెంట్ ఆసుపత్రిలోని టిబి యూనిట్ లో ఉన్న నిరుపేద రోగులకు నలుగురికి 6 నెలలకు సరిపడ పోషక ఆహారం ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మకుమారి మాట్లాడుతూ డాక్టర్లు ఇచ్చే సూచనలు సలహాలు పాటిస్తే క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ సిబ్బంది ఎం మురళి,ఎస్ ఆసియా,గల్లా ఆసుపత్రి కి చెందిన డాక్టర్ ఖలీద్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎంస్పీకి ఫిర్యాదు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : దళితులను కులంపేరుతో దూషించిన అగ్రవర్ణాల వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం రాజంపేట ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే కు దళిత నాయకులు దామర్ల శిద్దయ్య,డివి రమణ,సిగి చెన్నయ్య, తుమ్మల సురేష్,ఓబిలి పెంచలయ్య తదితరులు ఫిర్యాదు చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలపై చెప్పులు వేయడం, కాళ్లు పెట్టడం లాంటి నీచమైన సంస్కృతికి పాల్పడుతున్న వారిని తక్షణం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితులను కుల పేరుతో దూషించిన అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోని పక్షంలో దళితుల అంతా ఏకమై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.అక్రమ కేసులకు బయపడం అన్నారు.

చికెన్ వ్యర్థాలను తొలగించేందుకు కొత్త టెండర్లను పిలవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ పరిధిలో చికెన్ వ్యర్థాలను తొలగించేందుకు కొత్త టెండర్లను పిలవాలంటూ కడప నగర కమిషనర్ ను కలవడం వినతి పత్రం సమర్పించామని తెలుగుదేశం పార్టీ నాయకులు కొండా సుబ్బయ్య తెలిపారు. కడప నగరంలోని చికెన్ వ్యర్థాలను తరలించే కాంట్రాక్టర్కు ఆగస్టు నెలలో కాల పరిమితి అయిపోయిందనీ అప్పటినుండి ఇప్పటివరకు అతని దగ్గర నుండి రావలసిన బకాయిలు ఏడు లక్షలు తక్షణమే వసూలు చేసి వైసిపి వారి విమర్శలకు తావు లేకుండా కొత్త టెండర్లను పిలవాలని కార్పొరేషన్ కమిషనర్కు వినతి పత్రం సమర్పించామని తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే టెండర్లు క్యాన్సల్ చేసి కొత్త టెండర్లను అతి త్వరలో పిలుస్తామని అన్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, ఆవుల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)సమాజంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఆటవిక దశ, వేద కాలంలో మహిళలకు సమాన అవకాశాలు ఉండేవని క్రమక్రమంగా అవి తగ్గడం కనిపిస్తోందన్నారు. వేమన, వీర బ్రహ్మం మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వాలని వారి రచనల్లో సూచించారన్నారు. మహిళ దినోత్సవం సందర్భంగా పలు విభాగాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన వారికి అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వై వి యు విమెన్ సెల్ కన్వీనర్ ఆచార్య విజయలక్ష్మి, సభ్యులు ప్రొఫెసర్ మాధవి, సహ ఆచార్యులు డాక్టర్ అనూ ప్రసన్న, డాక్టర్ ఉస్మాన్ భాష, ఖాజా, సుమలత, విద్యార్థులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో మోటారు వాహనాలను నడపడానికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం చట్టవిరుద్ధం, దీనికి జరిమానా ఉంటుంది. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం అంటే మీరు రోడ్డు నియమాలకు కట్టుబడి ఉండాలని బాధ్యతాయుతంగా డ్రైవ్ చేయాలని అంగీకరించినట్లు. చట్ట ప్రకారం18 సంవత్సరాలు నిండని వారు వాహనం నడపరాదు. మైనర్లు వాహనం నడపటం వల్ల వారికి, ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సెల్ ఫోన్ డ్రైవింగ్ చెయ్యవద్దని. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని యువతకు సూచించారు.

ఇంటి పన్ను అందరూ చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి) నంద్యాల, వేపరాల,మైలవరం గ్రామపంచాయతీలో పారిశుధ్యం పనితీరుపై పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారిణి మాట్లాడుతూ గ్రామంలో ఇండ్ల వద్దకు వెళ్లి తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా సేకరించి, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం లో వర్మి కంపోస్ట్ తయారుచేసి రైతులు అమ్మి వాటి ద్వారా వచ్చే గ్రామపంచాయతీ అవసరాలకు ఉపయోగించుకోవాలని సంబంధించిన అధికారుకు సూచించారు. అన్ని గ్రామపంచాయతీలో 100 శాతం ఇంటి పన్ను లు వసూలు చేయాలని పంచాయతీ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామపంచాయతీలో (స్వమిత్ర) లో ఇంటి కొలతలను పరిశీలించి దొమ్మర నంద్యాల, వేపరాల గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర రెడ్డి పంచాయతీ కార్యదర్శులుమొదలైన వారు పాల్గొన్నారు

చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ సతీమణి

విశాలాంధ్ర- పులివెందుల: శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం వారి స్వగృహంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా ఉండాలని ఉద్దేశంతోనే సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరికి సద్వినియోగం అయ్యేటట్లు చేస్తున్నారని పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన లబ్దిదారులకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తున్నదని ప్రతి ఒక్కరికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వారికి ఎంతో సహకారం అందిస్తున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద 14,58,091/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. లింగాల మండలం, బోనాల గ్రామానికి చెందిన దిద్దే కుంట లక్ష్మీనారాయణ రెడ్డి కి . 1,51,877/- రూపాయలు, కామసముద్రం గ్రామానికి చెందిన దేవి రెడ్డి యోగేశ్వర్ రెడ్డి కు 23,163/-, బోనాల గ్రామానికి చెందిన ముద్దలబోయిన గంగాదేవి కు .23,920 రూపాయలు, వేంపల్లి మండలం వేంపల్లి పట్టణానికి చెందిన కొట్టే నడిపి రెడ్డప్ప కు 1,51,376 రూపాయలు, తాళ్లపల్లి గ్రామానికి చెందిన గోకనపల్లి రాజేశ్వరి కు 1,60,000 రూపాయలు, తొండూరు మండలం మడూర్ గ్రామానికి చెందిన కొవ్వూరు రేణుకకు .20,000/- రూపాయలు, కోకటం అమర్నాథ్ రెడ్డి కుమార్తెకు కు 20,500/- రూపాయలు, సింహాద్రిపురం మండలం లోమడ గ్రామానికి చెందిన సంగిరెడ్డి అమరేశ్వర్ రెడ్డి కు.23,400/- రూపాయలు, పులివెందుల పఠనం చెన్నారెడ్డి కాలనీకు చెందిన నేసే యోసేపుకు కు .75,250/- రూపాయలు, పెద్ద కొండప్ప కాలనీకు చెందిన కుంజేటి లలితాదేవి కు 2,00,000/- రూపాయలు, రాజీవ్ కాలనీకి చెందిన చప్పిడి మల్లికార్జున రెడ్డికు 1,22,465/- రూపాయలు ప్రశాంతి నగర్ కు చెందిన సగబాలశివాకు 1,13,338 రూపాయలు, అచ్చవెల్లి గ్రామానికి చెందిన వల్లపు రమేష్ బాబు కుమారుడికి .30,786/- రూపాయలు, వెంకటాపురం గ్రామానికి చెందిన పులివెందుల వాణికు 13,350/- రూపాయలు, ఎస్సిబ కాలనీకి చెందిన పసుపులేటి శివకు 10,000/- రూపాయలు, కాకర్ల నాగేశ్వరమ్మకు 1,72,236/- రూపాయలు, వేముల మండలం, వి.కొత్తపల్లె గ్రామానికి చెందిన సర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి కుమార్తెకు.1,21,080/- రూపాయలు చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియ జేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందించడం జరుగుతుంది అన్నారు. మీ కుటుంబానికి ఆసరాగా... ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతావాది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

ఉద్యోగం పేరుతో యువతకు గాలం

17 లక్షలు మోసపోయిన 5 మంది -పోలీసులకు ఫిర్యాదు- కేసు నమోదు

విశాలాంధ్ర - సుండుపల్లె : నిరుద్యోగులే లక్ష్యంగా ఉద్యోగం పేరుతో యువకులకు గాలం వేసి కొందరు అక్రమార్కులు గుంటూరుకు చెందిన జాషువా నవ్య హైదరాబాదుకు చెందిన సాయి తేజలు నిరుద్యోగ యువతనే లక్ష్యంగా చేసుకుని మోసం చేసేందుకు పక్కా ప్రణాళికతో మండల పరిధిలోని పొలిమేర పల్లెకు ఓకే కుటుంబానికి చెందిన అయ్యప్ప రెడ్డి, తోపాటు మరో నలుగురు మొత్తం ఐదు మంది దగ్గర 17 లక్షలు కాజేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం అయ్యప్ప రెడ్డి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగాలు ఇస్తామంటూ లక్షలు దోచుకొంటున్న దళారులు నమ్మొద్దన్నారు.ఎస్పీ, డి.ఎస్.పి, రూరల్ సీఐ ఆదేశాల మేరకు యువత అవగాహనతో మెలగాలన్నారు ఈ మధ్యకాలంలో ఉద్యోగాల పేరుతో మోసపోయిన యువతీ యువకులు ఎక్కువ శాతం ఉన్నారని, కేవలం సుండుపల్లి మండల పరిధిలో దాదాపు 40 లక్షలు రూపాయలు మోసపోయిన వారు ఉన్నారని ఎస్సై తెలిపారు.

50 లక్షల రూపాయలతో తాగునీటి పైప్‌లైన్ పనులు

విశాలాంధ్ర-నందలూరు : మండలం లోని నల్ల తిమ్మయ్యగారి పల్లి నడిగడ్డ అగ్రహారం నుంచి చెన్నయ్యగారి పల్లి గ్రామం వరకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అర్బన్ మిషన్ కింద ఎంపీడీవో రాధా కృష్ణంరాజు ద్వారా 50 లక్షల రూపాయలతో త్రాగునీటి పైప్లైన్ పనులను ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంగళవారం ప్రారంభించారు. గతంలో టెండర్లు పిలవడం జరిగిందని ఆలస్యం కావడంతో నిధులు వెనక్కి వెళుతున్న తరుణంలో ప్రత్యేకంగా అనుమతి తీసుకొని కాంట్రాక్టర్ సందీప్‌కు పనులను ఇవ్వడం జరిగింది. ఈ పనులను ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాణ్యమైన పైపులతో పనులను త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు 38 అడుగుల లోతులో నీరు పడతాయని తెలపడంతో మార్చి, ఏప్రిల్ నాటికి డ్రై అయిపోతాయని, 80 అడుగులు లోతులో బోర్ వేస్తే ఎప్పటికీ నీరు ఉంటుందని తెలిపారు. ఎక్కువ లోతులో వేయడం వల్ల కలకాలం నీరు అందుబాటులో ఉంటుందని, అట్లు వేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఎంపిపి ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు.

యువత పోరు జయప్రదం చేయండి

మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుదా సూచనలతో వైయస్సార్ పార్టీ కార్యాలయం ఆవరణంలో అట్లూరు మండల వైసిపిపార్టీ అధ్యక్షుడు ముడమల ప్రభాకర్ రెడ్డి, వేములూరు సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు నేడు బుధవారం12 వ తేదీన కడప నగరంలో తలపెట్టిన యువత పోరు గోడ పత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టిన ఈ కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.. విద్యార్థులకు, నిరుద్యోగులకు యువతకు అండగా నిలుస్తూ మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో నేడు 12వ తేదీ బుధవారం కడప పట్టణంలో నిర్వహించబోయే ఫీజు పోరు కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, ఆరవ వెంకటసుబ్బారెడ్డి, రాజవోలు శివశంకర్ రెడ్డి, రాజవోలు వెంకటసుబ్బారెడ్డి, యువ నాయకుడు కృష్ణారెడ్డి, శ్యాము, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఛలో విజయవాడ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - సుండుపల్లె : ఈనెల 17వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులకు కరపత్రాలు అందించి ప్రచారం నిర్వహించారు. పంచాయతీ కార్మికులు, వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతినెలా ఐదవ తేదీన జీతం ఇవ్వాలని, తొలగించిన పంచాయతీ కార్మికులను తిరిగి తీసుకోవాలని ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్మికులు సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేంద్ర, సహాయ కార్యదర్శి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని

విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈ నెల 14 వ తారీఖున శుక్రవారం రోజున జనసేనపార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురం లో జరిగే 12 వ జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జనసేనపార్టీ నాయకులు మద్దెల వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు.మంగళవారం తన కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ మేధావులు ప్రముఖులు వేదిక పై అమూల్యమైన సందేశాన్ని ఇస్తారన్నారు.పిఠాపురం లో పండుగ వాతావరణంలో జరిగే జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు జనసైనికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా పుట్టా రవికుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల కేంద్రమైన ఖాజీపేటలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు పిఆర్. కె హాస్పిటల్ ఎండి డాక్టర్ రవి కుమార్ యాదవ్ పుట్టినరోజును మంగళవారం డాక్టర్ రవి కుమార్ చిన్నాయన తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు నెల్లూరప్ప యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం మండల టిడిపి నాయకులు పాల్గొని పుట్టా రవికుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు గంగవరం ఆదినారాయణరెడ్డి (బాబు), బి టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జునరెడ్డి, రావులపల్లి ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, రెడ్డిరి సుబ్బిరెడ్డి, గడ్డం జానకిరామ్, గోవిందు సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జి సరిటాల వీరయ్య, నాగపట్నం రామసుబ్బయ్య, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మతల్లిని దర్శించుకున్న

టీడీపీ యువ నాయకులు మౌర్యా రెడ్డి



విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లిని మంగళవారం టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చెల్లు గంగరాజు యాదవ్, చెల్లు దినేష్ యాదవ్‌లు టిడిపి నాయకులు మౌర్యా రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈడిగపల్లె గ్రామానికి చెందిన చికెన్ సెంటర్ మురికినాటి వేణు ఆహ్వానం మేరకు విందు కార్యక్రమంలో మౌర్యా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చికెన్ సెంటర్ వేణు మౌర్యా రెడ్డిని పూల బొకేతో స్వాగతం పలికి దృశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ యువ నాయకులు యనమల మదన్ మోహన్, ఉమా మహేశ్వర్ రెడ్డి, కావలి ఆంజనేయులు, హేమంత్, రవి, శంకర్, భాస్కర్ రెడ్డి, ఆదిమూలం రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలి

పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: ఈనెల నాలుగో తేదీన రాయచోటిలో వీరభద్ర స్వామి పార్వేట ఉత్సవం సందర్భంగా జరిగిన సంఘటన పైన జ్యుడీషియల్ ఎంక్వైరీ వేసి సమగ్ర విచారణ జరిపి సంఘటనకు కారకులైన దోషుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం బిజెపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ సంఘటన జరిగినప్పుడు జిల్లా ఎస్పీ సమక్షంలోనే స్థానికంగా ఉన్న ఎస్ఐ నరసింహారెడ్డి, మదనపల్లి డిఎస్పి ప్రకాష్ , స్థానిక సీఐ లు ముగ్గురు పరుష పదజాలంతో హిందువులు పైన ముఖ్యంగా మహిళలు స్వామివారికి టెంకాయ కుంకుమ ఇచ్చే వారి పైన మాట్లాడుతూ వారిపైన పైన లాఠీచార్జ్ చేయడం జరిగిందన్నారు . లాటి ఛార్జ్ చేసిన తర్వాత స్థానిక ఎస్ఐ నరసింహారెడ్డి హిందూ సంస్థలైన ఆర్ఎస్ఎస్ విహెచ్పి పేర్లు పెడుతూ వారికి సంబంధించిన కార్యకర్తలు నా పైన కాలు పెట్టి గొంతు నిలిమి చంపబోయారనే కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని,ఇది అసత్య దూరమైన ఆరోపణ అని, మీ దగ్గర దానికి సంబంధించిన ఏదైనా వీడియో ఉంటే వెంటనే బయటపెట్టాలని తెలిపారు. ఇది కేవలం హిందూ సంస్థల పైన ద్వేషంతో వారు వ్యవహరించినట్టు అనిపిస్తున్నది కావున ఈ సందర్భంగా హిందువుల పైన పెట్టిన కేసులను భేషరతుగా ఉపసంహరించుకోవాలని, అలాగే దీనికి బాధ్యులైనటువంటి ఎస్ఐ ,సీఐ, డీఎస్పీ ల పైన చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందని తెలిపారు. లేనిపక్షంలో మహిళా బిజెపి రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో కమిషన్, మానవ హక్కుల కమిషన్, బీసీ కమిషన్ లకు త్వరలో ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు. అదేవిధంగా ఆలయానికి సంబంధించిన వందల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని, వాటన్నిటిని కాపాడాలని కోరారు. ముఖ్యంగా పారువేట ఉత్సవానికి సంబంధించి ఆరు ఎకరాల భూమి ఉంటే ఇప్పుడు రెండు సెంట్లు మాత్రమే మిగిలిందని, దానిపైన జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి దేవస్థానికి సంబంధించిన భూములు పైన సమగ్ర సర్వే చేసి దేవాలయ భూములను దేవాలయానికి అప్పగించాలని బిజెపి డిమాండ్ చేస్తుందని తెలిపారు. స్వామి వారి ఊరేగింపు దేశంలో ఏ గుడిలో మొదలైన మంగళ హారతులు మేళతాళాలతోనే స్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా బయటకు వచ్చి తిరిగి గుడికి చేరేంతవరకు మంగళ వాయిద్యాలతో నడుస్తుందని, అలా జరగని పక్షంలో అది అప శుభము అని అన్నారు. కానీ జిల్లా స్థాయి అధికారులుగా ఉండి జైశ్రీరామ్ అని అనకూడదు అని అనడం అనేది చాలా దౌర్భాగ్యమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ ,పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి ,చిన్నయ్య, తోట నగేష్, మండల ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

- వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల గుండెల్లో పుట్టి, విశ్వసనీయత, విలువలు, సిద్ధాంతాలుతో ప్రజాక్షేత్రంలో పురుడుపోసుకున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్ట్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహానేత వైఎస్ఆర్ అకాల మరణం తరువాత ఆయన లక్ష్యాలు, ఆశయాలును ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజల కోసం వైఎస్ జగన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారన్నారు. జగన్ పోరాటపటిమే పధ్నాలుగేళ్ల రాజకీయ ప్రస్థానానికి నిదర్శనమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కష్ట నష్టాలలో తోడుగా ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తల కష్టాలలోపాలు పంచుకుంటామన్నారు. 12న బుధవారం ఉదయం 8.30 గంటలకు రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది :మాలమహానాడు

విశాలాంధ్ర- పీలేరు :ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని -కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని మాలమహానాడు మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి దుర్గా ప్రసాద్ అన్నారు నేడు పీలేరు పట్టణ మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తునమని అన్నారు. మాలమహానాడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మల రవిచంద్ర,కార్యవర్గ సభ్యులు పెట్లు గణేష్,కోప్పల వినయ్ కుమార్,నీలా మనోజ్, కార్తీక్,జనార్దన్, తదితరులు పాల్గొన్నారు

సిసి రోడ్లు ప్రారంభించిన బిసి రాష్ట్ర కార్యదర్శి పురం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణంలోని బండ్ల వంకలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బి సి కార్యదర్శి పురం రామ్మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డమ్మ పది లక్షల రూపాయల వ్యయంతో బండ్ల వంకలో సిసి రోడ్లు పనులు ప్రారంభించారు. పీలేరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులు కల్పిస్తూ ప్రత్యేక చొర చూపిస్తున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అవకాశ మొచ్చినప్పుడల్లా అసెంబ్లీలో ప్రతిసారి పీలేరు నియోజకవర్గం అభివృద్ధి, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కష్టాన్ని గుర్తించి తన గళాన్ని వినిపిస్తున్నా రన్నారు. పీలేరు పట్టణమే కాకుండా నియోజకవర్గ పరిధిలో అన్నిచోట్ల అన్ని రకాలుగా అభివృద్ధికి సహాయ సహకారాలందిస్తూ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాదర్, అశోక్, ఎస్టి నాయకులు సురేష్, షరీఫ్, అంజి, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

భవనం సీజ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మెయిన్ బజారులోని డోర్నెంబరు 1-1-10 గల భవనాన్ని మంగళ వారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు.గత 7 సంవత్సరాల నుండి పురపాలికకు ఆస్తి పన్ను చెల్లించని నేపథ్యంలో యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ పుల్లయ్య, ఆర్ఐ సురేష్‌రెడ్డితో పాటు చాంద్‌బాష, యంత్రాంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ శేషఫణి మాట్లాడుతూ మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ప్రజలు తమ ఆస్తి, నీటి పన్నులు సకాలంలో చెల్లించి సహకరించాలని ఆయన కోరారు.

రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

భూముల రిసర్వే పకడ్బందీగా నిర్వహించాలి: సీసీఎల్ఏ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని,జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని సీసీఎల్ఏ జి.జయలక్ష్మి అన్నారు.మంగళవారం విజయవాడ నుండి రెవెన్యూ సదస్సులు, భూముల రిసర్వే పై అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డితో కలసి సీసీఎల్ఏ జి. జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా సీసీఎల్ఏ జి.జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను పరిశీలించి, స్వయంగా వెళ్లి అర్జీదారునితో మాట్లాడి అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చేయాలని అన్నారు. అలాగే భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖ లో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా వేగవంతంగా పూర్తి చెయాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వక క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. ఇందుకు ఆయా తహసీల్దార్, విఆర్ఓలు భాధ్యత నివహించాలని అన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరి గా చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పాల్గొన్నారు. బోర్డు మీటింగ్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సర్వే ల్యాండ్ అధికారి మురళీకృష్ణ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చీరల అలంకరణలో దర్శనమిచ్చిన గ్రామదేవత

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ళ గ్రామంలో వెలసిన గ్రామదేవత శ్రీశ్రీశ్రీ కోట పోలేరమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ క్రోది నామ సంవత్సర దేవి శరన్నవరాత్రి నాలుగవ రోజు ఆది వారం సందర్భంగా చీరల అలం కరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు.

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని

పెద్ద కాలువలలో పూడిక తీసివేత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్ద కాలువలలో పూడిక తీసివేత కార్యక్రమాన్ని చేపడుతున్నామని కడప నగరపాలక సంస్థ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని పెద్ద కాలువలలో వ్యర్ధలను తొలగిస్తున్నా మన్నారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వర్షం నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు ఇప్పటినుండి తగు చర్యలు చేపడుత న్నామని తెలిపారు. కడప నగరపాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం విస్తృతంగా చర్యలు చేపట్టబ డ్డాయి. అందులో భాగంగా వాకింగ్ చేయిస్తున్నామన్నారు. మామిళ్ళ పల్లి మరియు విజయ దుర్గమ్మ కాలనీ ప్రాంతాలలో ఫాగింగ్ నిర్వహించబడిందన్నారు.మామిళ్ళపల్లి రవీంద్ర నగర్ మరి యు మోచంపేట ప్రాంతాల్లో స్ప్రేయింగ్ నిర్వహించబడింద న్నారు.గంజి గుంట కాలనీ మరియు ద్వారకా నగర్ ప్రాంతాల్లో డీసిల్టింగ్ చేపట్టబడిందనీ తెలిపారు.

మాలేపాడు సర్పంచ్ చెక్కు పవర్ రద్దు

నిధుల దుర్వినియోగంపై విచారణ పూర్తి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని మాలేపాడు గ్రామ సర్పంచ్ కుప్పన్నగారి శకుంతలమ్మ చెక్కు పవర్‌ను రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు జనరల్ ఫండ్స్ దుర్వినియోగం చేశారని ఉప సర్పంచ్ మేకల ఈశ్వరరెడ్డితో పాటు ఆరు మంది వార్డు సభ్యుల అభియోగాలపై విచారణ జరిపిన అధికారులు ఆర్టీపీపీ, సీఎస్ఆర్ నిధులు రూ.23,21,101 ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసినట్లు తేల్చారు. ఈ నేపథ్యంలో ఏపీసీఆర్ యాక్టు 1994 మేరకు సర్పంచ్ శకుంతలమ్మ చెక్కు పవర్‌ను రద్దు చేస్తూ అండర్ సెక్షన్ 42 (3) మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యార్థి యువత భవితను దెబ్బతీసింది జగనే

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

విశాలాంధ్ర -రాజంపేట: యువత భవిష్యత్తును దెబ్బతీసింది జగన్మోహన్ రెడ్డేనని, నేడు " యువత పోరుతో " దొంగాట మొదలుపెట్టారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మార్చి 12వ తేదీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టే ఫీజు పోరు కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు చేయాలని అన్నారు. రూ 4,271 కోట్లు ఫీజు, వసతి దీవెన బకాయిలు పెట్టింది జగన్ రెడ్డి ప్రభుత్వమే కదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలల్లోనే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రూ 788 కోట్ల రూపాయలు విడుదల చేశారన్నారు. 2014 - 2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం రూ 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇచ్చారని, దాన్ని జగన్ 9 లక్షల మందికి కుదించి ఏడు లక్షల మంది విద్యార్థులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఆరు లక్షల మందికీ చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వగా దాన్ని జగన్ ప్రభుత్వం రద్దుచేసి యువతకు ద్రోహం చేశారని మండిపడ్డారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ హామీపై జగన్ మాట తప్పి మడమ తిప్పారని ఎద్దేవా చేశారు. కమీషన్ల కక్కుతి కోసం పరిశ్రమలపై దాడి చేసి జగన్ ప్రభుత్వం పెట్టుబడులన్నీ పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచారని అన్నారు. జగన్ రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ప్లై నిధులు ఒక లక్ష కోట్లు దారి మళ్లించి స్వయం ఉపాధి పథకాలు నీరు కార్చారని పేర్కొన్నారు. 2014-2019 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో 12 లక్షల ఉద్యోగాలుతో యువతకు ఉపాధి కల్పించారని అన్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ ఐటిలో 5 వేల ఉద్యోగాలు మాత్రమే ఉండగా 2019 నాటికి ఐటి మంత్రి నారా లోకేష్ 35 వేలకు పెంచారన్నారు.గడిచిన తొమ్మిది నెలల్లోనే 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారని, నాలుగు లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి జరుగుతుందన్నారు.యువ పోరు పేరుతో మరోసారి యువతను మోసం చేసే జగన్ రెడ్డి మరోసారి జగన్నాటకం ఆడుతున్నారన్నారు. ఉద్యోగాల కల్పన చంద్రబాబుకే సాధ్యమని, యువత భవిత నారా లోకేష్ తోనే ఉందన్నారు. పోరు దీక్షలు ఎన్ని చేసినా కూడా రాష్ట్రంలోని విద్యార్థులు యువత నమ్మరన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు శివప్రసాద్, నియోజకవర్గ నాయకులు ముబిసిర్ తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్ర భారతిని యధావిధిగా కొనసాగించాలి

వెలుగు మండల సమాఖ్య కార్యాలయం వద్ద గ్రూపు సభ్యులతో ధర్నా: ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: బి కొత్తకోట మండలం బడికాయలపల్లి -4 గ్రామ సమాఖ్య సంఘమిత్ర భారతి పేరును ఆన్ లైన్ లో తొలగించిన వెలుగు మండల సమాఖ్య అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సంఘమిత్రగా భారతి ని యదావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా, జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సమాఖ్య సభ్యులతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంఘమిత్ర గా భారతి న కొనసాగించాలని కోరుతూ వెలుగు మండల సమాఖ్య కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 లో సమాఖ్య మినిట్స్ తీర్మానం ప్రకారం సంఘమిత్రగా భారతి ఎన్నుకున్నారని తెలిపారు.అప్పటి నుంచి సంఘమిత్ర గా విధులు నిర్వహిస్తున్న భారతి పేరును అకారణంగా అప్పటి ఏపిఎం ఆన్ లైన్ లో పేరు తొలగించారని ఆరోపించారు.గ్రూపు సభ్యుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా సంఘమిత్ర భారతి నీ తొలగించామని చెప్పడం అన్యాయం అన్నారు.సంఘమిత్రకు జరిగిన అన్యాయంపై న్యాయం స్థానాన్ని ఆశ్రయిస్తే యదావిధిగా కొనసాగించాలని అంటే కోర్టు ఆదేశాలను కూడా వెలుగు మండల సమాఖ్య అధికారులు భే ఖాతరు చేస్తున్నారని విమర్శించారు.జిల్లా పీడీ, కలెక్టర్ చొరవ చూపి సంఘమిత్ర భారతి కి జరిగిన అన్యాయం సమగ్ర విచారణ జరిపి సంఘమిత్ర గా భారతినే కొనసాగించాలని లేనిపక్షంలో గ్రూపు సభ్యులతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగి స్తావ ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్,బాలకృష్ణ, గఫూర్, అధిక సంఖ్యలో సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలనీలో మౌలిక వసతులు

ఎమ్మెల్యే ఆది అధికారులతో చర్చించిన ఫలితంగా నిధులు మంజూరు

ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల సూచనలతో పనులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని ప్రభుత్వ లేఅవుట్ (ఎన్టీఆర్ కాలనీ) పేదలకు ఉద్దేశించి నిర్మించిన గృహ సముదాయాల వద్ద రూ. 8.14కోట్లతో మౌలిక వసతుల కల్పన పనులు జరుగుతున్నాయి. కొనసాగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి చొరవతో నిధులు మంజూరు కాగా ఇక్కడ రోడ్లు, మురుగుకాలువలు, భూగర్భ డ్రైనేజీ, కల్వర్టులు, సంపు, ఓవర్‌హెడ్ ట్యాంకు, నీటి సరఫరాకు ఉద్దేశించిన పైపులైన్లు వంటి పనులు చేపట్టారు. ఇక్కడ అపార్టుమెంటు తరహాలో 1584 టిడ్కో ఇళ్లు నిర్మితంకాగా ప్రభుత్వ స్థలంలో మరో సుమారు 1600 గృహాల నిర్మాణంజరుగుతోంది. లబ్దిదారులకు అవసరమైన వసతులు కల్పించకపోవడంతో ఇప్పటి వరకు అవి నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఈ వ్యవహారం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి దృష్టికి పోవడంతో ఆయన స్పందించి సంబంధిత అధికారులతో చర్చించిన ఫలితంగా మౌలిక వసతులు సాధ్యమయ్యాయి. ఈ సందర్భంగా చైర్మన్ హర్షవర్ధన్, కమీషనర్ శేషఫణి మాట్లాడుతూ పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామని మౌలిక వసతుల కల్పన పూర్తికావడం ద్వారా లబ్దిదారులకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని వారన్నారు.

మిట్స్ సివిల్ డిపార్టుమెంట్ విభాగానికి అక్రెడిటేషన్

3విశాలాంధ్ర-మదనపల్లె: అంగళ్ళు సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె మిట్స్ కళాశాలకు చెందిన సివిల్ డిపార్టుమెంట్ విభాగానికి నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్ నాలుగేళ్ల పాటు అక్రెడిటేషన్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలియజేసారు. ఈ ప్రతిష్ఠాత్మక అక్రెడిటేషన్, కళాశాల యొక్క విద్యా మరియు పరిశోధన రంగాల్లో ఉన్నత ప్రమాణాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ గుర్తింపు ద్వారా ల్యాబొరేటరీ సదుపాయాలు, సాంకేతిక నైపుణ్యాలు, మరియు నాణ్యతా నిర్వహణ వ్యవస్థలు అత్యున్నత ప్రమాణాలను పాటిస్తున్నాయని తెలియజేస్తుంది. ఈ గుర్తింపు ద్వారా పరిశోధన సామర్థ్యాలను పెంచుకోవడమే కాకుండా, పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుని, విద్యార్థులు మరియు ఇతర భాగస్వాములకు మెరుగైన సేవలను అందించగలదు. ఈ ఘనతను సాధించడానికి కృషిచేసిన అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, సివిల్ విభాగాధిపతి డాక్టర్. దీపాంకర్ రాయ్ అభినందనలు తెలియజేసారు.

ఛలో పిఠాపురం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి.

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 14 పిఠాపురంలో జరగనున్న ఆవిర్భావ సభకు జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు తరలిరావాలని ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారని,ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి పిలుపునిచ్చారు.12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పిఠాపురంలో భారీ బహిరంగ సభ జరగనున్నట్లు ఆయన తెలిపారు.

యువత పోరుతో ప్రభుత్వాన్ని నిలదీద్దాం



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : యువత పోరు పేరుతో నిర్వహించే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రామిరెడ్డి ధ్వజారెడ్డి పిలుపు నిచ్చారు.మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల12 వ తారీఖున చేపట్టే యువత పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాడాలన్నారు. నిరుద్యోగులను,యువతను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రభుత్వ వైఖరిని నిలదీయడమే ప్రధాన అంశం అన్నారు.అదేవిదంగా పార్టీ 14 వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జెండా ఆవిష్కరణ అనంతరం బయలుదేరి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలన్నారు.

పాఠశాలల విలీన పక్రియను నిలిపివేయండి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ప్రస్తుత ప్రభుత్వము రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలను కనుమరుగు చేసేందుకు కంకణం కట్టుకున్నదని,అలాంటి విధానాన్ని విరమించుకోకపోతే ఉద్యమాన్ని చేపడతామని పోరుమామిళ్ల మండల ఫ్యాప్టో నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సి.బి.బాల అంకిరెడ్డి గారికి వినతి పత్రం అందిస్తూ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మరియు ఉపాధ్యాయుల ఆమోదంతో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొని రావాలని, అలాకాకుండా సొంత నిర్ణయంతో పాఠశాలలను విలీన పక్రియచేస్తే, పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య దూరమవుతుందని, 50 మంది విద్యార్థులున్న ప్రతి పాథమిక పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాల గా మార్పు చేసి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలనీ, లేనిపక్షంలో మొండి గా వ్యవహరిస్తే ఉద్యమబాట పడతామనితెలియజశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కె. పుల్లయ్య, నూనె శ్రీనివాసులు, కె. వెంకట్రామిరెడ్డి, చంద్రహాసరెడ్డి, పుల్లారెడ్డి, చెన్నయ్య, రాంబూపాల్ రెడ్డి, జయరామిరెడ్డి, గుర్రయ్య, ఈశ్వరయ్య, జి. శ్రీనివాసులు, కె. జె. ప్రవీణ్, యమ్. సి. గుర్రయ్య, అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి ఎంపీడీవో సస్పెండ్

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయంలో సుమారు 6 లక్షల నిధులు దుర్వినియోగం ఆరోపణపై ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన లక్కిరెడ్డిపల్లె ఎంపీడీవో రెడ్డయ్యను అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సస్పెండ్ చేసినట్లు ఒంటిమిట్ట ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు 15 ఆర్థిక సంఘం సుమారు 15 లక్షల రూపాయలు నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణపై ఐదు మందిని సస్పెండ్ చేసిన విషయం తెలిసింది.

ఎమ్మెల్సీ స్థానాలు కేటాయింపు పట్ల హర్షం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోని మూడు శాసనమండలి స్థానాలకు సంబంధించి రెండు స్థానాలను బీసీ సామాజిక వర్గాలకు కేటాయించడం పట్ల బీసీ సామాజిక వర్గాలు హర్షించదగ్గ విశయం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ వెంకటకృష్ణయ్య యాదవ్ తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుండి బీసీలు వెన్నుదన్నుగా ఉంటున్న విశయం తెలిసిందేనని, తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని చెప్పడమే కాకుండా ప్రాధాన్యతను ఆచరణలో చూపించడం సంతోషించదగ్గ పరిణామం అని, ఇదే క్రమంలో భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో, ప్రస్తుత నామినేటెడ్ పదవులలో బీసీలకు 34శాతం ప్రాధాన్యతను కల్పించాలని బీసీల అభివృద్ధిని కాంక్షించే తెలుగుదేశం పార్టీని బీసీలు ఎన్నటికి విస్మరించరని, బీసీ సామాజిక వర్గాలకు చెందిన బీద రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడులకు అదేవిధంగా ఎస్సీ మహిళా నాయకురాలు కావలి గ్రీష్మకు శాసనమండలి సభ్యులుగా ప్రాధాన్యత కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.

కూటమి ప్రభుత్వం హామీ మేరకు ఇంటి స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర-కొండాపురం: ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ఎన్నికల అనంతరం నెరవేర్చడం లేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు కావస్తున్నప్పటికి ఇచ్చిన మాట పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, ఈ విశయంపై ఇప్పటికే రాష్ట్ర కేబినెట్‌లో ఆమోదం పొందిన క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదని వివరించారు. మండలంలో గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల 22గ్రామాలు ముంపునకు గురికావడం వల్ల సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులు అయ్యారని, భూములు కోల్పోవడం వల్ల రైతులు, రైతు కూలీలు ఎలాంటి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి స్థలాలతో పాటు, ఇంటి నిర్మాణానకు 5లక్షల రూపాయలు మంజూరు చేయాలని, ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి కేటాయించాలని కోరుతూ రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ, ఏఐటీయూసీ అధ్యక్షులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో పన్నుల వసూళ్లు రూ.3.32కోట్లు

మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి -లక్ష్యసాధన దిశగా అడుగులు
పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి : కమీషనర్ శేషఫణి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక యంత్రాంగం పన్నుల వసూళ్లలో లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తోంది. పురపాలిక మార్గదర్శకాల ప్రకారం మొండి బకాయిలతో కలిపి ఆస్తి పన్ను రూ.3.6కోట్లు, నీటి పన్ను రూ.2.41కోట్లు వసూలు కావాల్సి ఉంది. ఇందులో ఇప్పటి వరకు ఇంటి పన్నులకు సంబందించి 1.80కోట్లు నీటి పన్నుల కింద రూ.1.52కోట్ల మేర వసూలైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆస్తి పన్నులను ఓసారి పరిశీలిస్తే ఐలా మొత్తాలతో కలిపి రూ.3.6కోట్లు ఉండగా ఇందులో ఐలా మొత్తాన్ని మినహాయిస్తే పన్నుల వసూళ్లలో రాష్ట్రస్థాయిలోని 126 మున్సిపాలిటీలలో ఎర్రగుంట్ల పురపాలిక 37వ స్థానంలో మెరుగైన స్థితిలో నిలిచిందని చెప్పవచ్చు. మొండిబకాయిల వసూళ్ల కోసం కమీషనర్ శేషఫణి క్రింది స్థాయి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ వ్యవహారంలో యంత్రాంగం కఠినంగానే వ్యవహరిస్తోందని చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలకు సంబందించి రూ.2.82 కోట్లు వసూలు కావాల్సి ఉండగా రూ.3.20లక్షలు వసూలైంది. కేంద్ర ప్రభుత్వ ఆస్తులకు సంబందించి రూ.36.61 లక్షలు వసూళ్లు చేయాల్సి ఉండగా రూ.14,882 మాత్రమే వసూలైంది. కమీషనర్ శేషఫణి సలహాలు, సూచనల మేరకు ఆర్ఐ లక్కా సురేష్‌రెడ్డితో పాటు మున్సిపల్, సచివాలయాల ఉద్యోగులు, సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పన్నులు వసూలు చేస్తున్నారు. పన్నుల చెల్లింపుకు సంబందించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టారు. పురపాలిక పరిధిలోని నివాస గృహాలతో పాటు నాపరాయి పరిశ్రమలకు సంబందించిన పన్నులను వసూలు చేసే ప్రక్రియ వేగవంతమైంది. ప్రజలు తమ పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ శేషఫణి వినతిచేశారు. నిర్ణీత గడువు లోపు పన్నుల వసూళ్లలో లక్ష్యాన్ని చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కష్టపడే వారికే బిజెపిలో గుర్తింపు

విశాలాంధ్ర-వేంపల్లి: బిజెపిలో కష్టపడే వారికి సరైన గుర్తింపు లభిస్తుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాజపా లో కాస్తపడిన వారికి గుర్తింపు వస్తుందంటానికి సోమువీర్రాజు నిదర్శనమన్నారు. రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి నుండి బీజేపీ అభ్యర్థి గా సోమువీర్రాజు ఎంపికపై స్థానిక బీజేపీ నేతలతోకలసి స్వీట్లు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత తో పాటు నమ్మిన సిద్ధాంతం కోసం అంత్యోదయ స్ఫూర్తితో గత 45సంవత్సరాలనుండి భాజపా లో కొనసాగుతూ ప్రభుత్వాలా వైపల్యలపై, ప్రజా సమస్యల పరిస్కారమే ద్యేయం గా అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి సోమువీర్రాజు అని అన్నారు. ఆయన రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కేంద్ర ఆదినాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు సౌభాగ్యలక్ష్మి,మునగలవెంకటరమణప్రసాద్రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర,ప్రసాద్ చరణ్ పాల్గొన్నారు.

కుందునది పనులపై ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగంగ నీటిపారుదలపై రైతు బంధావుడు రైతు పక్షపాతి అసెంబ్లీలో ప్రస్తావన చేశారు. బ్రహ్మం సాగర్ ప్రాజెక్టులో 17 టీఎంసీల నీరు నిల్వ ఉంచేందుకు నిర్మించారు. బ్రహ్మం సాగర్ లో ఇంతవరకు పూర్తిస్థాయిలో నీరు నిండలేదు.వర్షాకాలంలో వర్షపు నీటి వల్ల మాత్రమే డ్యామ్ నిండుతుంది.528 కోట్ల రూపాయలతో కుందు నది నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు నింపేందుకు టెండర్లు పిలిచారు.టెండర్లు మాత్రమే పిలిచారు పనులు ప్రారంభించలేదు.బ్రహ్మం సాగర్ లో నీటిని నింపడం ద్వారా బద్వేలు మైదుకూరు నియోజకవర్గలలో నీరు పుస్కాలంగా సస్యశ్యామలంగా ఉంటుంది.బ్రహ్మంగారిమఠంలో ఉపకాలువలు అపరిష్కృతంగా చాలా ఉన్నాయి వాటిని తయారు చేయాలన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఎప్పుడు ప్రారంభిస్తారు. పూర్తి ఎప్పుడు చేస్తారు చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు.మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం చెప్పారు.రాష్ట్రంలో 91 శాతం రిజర్వాయర్లు నింపగలిగాం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో పనులు ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తామన్నారు.

యువత పోరును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వేంపల్లి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష, రవిశంకర్ గౌడ్‌లు కోరారు. మంగళవారం ఉదయం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వారు పార్టీ నాయకులతో కలిసి యువత పోరుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఆయన గాలికి వదిలేసారని విమర్శించారు. నిరుద్యోగ భృతి రూ 3వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఈ పథకాన్ని అమలు అలాగే ప్రతి లబ్ధిదారునికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి ఏదో ఆరకొరగా ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. చాలామంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారు. అలాగే తల్లికి వందనం గత విద్యా సంవత్సరంలో అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకానికి సంబంధించి రూ 12 వేల కోట్లు బడ్జెట్ అవసరం కాగా కేవలం రూ 9 వేల కోట్లు మాత్రమే పింఛన్ల కంపెనీకి సంబంధించి బడ్జెట్లో రూ 5వేల కోట్లు తగ్గిపోయిందన్నారు. అదేవిధంగా ఉచిత బస్సు పథకం అమలు ఇంతవరకు అమలు కాలేదని పేర్కొన్నారు. ఉద్యోగులకు సంబంధించి వేతనాలు సక్రమంగా అందడం లేదని, వారికి రావాల్సిన బకాయిలు కూడా చెల్లించే పరిస్థితి లేదన్నారు. ఐ.ఆర్, డి ఎ, బకాయిల సంబంధించి ఊసే లేదన్నారు. నాడు - నేడు మనబడి పథకాన్ని ఎత్తేసారని, ఫీజు రియంబర్స్మెంట్ అమలు నోచుకోలేదని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమానికి వైసిపి శ్రేణులు భారీగా తరలిరావాలను వారు పిలుపునిచ్చారు.

మార్చి 19న చలో విజయవాడ విజయవంతం చేద్దాం
కరపత్రాలు విడుదల చేసిన ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాల పెంపుకై మార్చి 19న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దామని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక మొలకలచెరువు లో చలో విజయవాడ కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 22 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలకు నోచుకోకుండా గౌరవ వేతనం 3వేల రూపాయలకే పనిచేస్తున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు 10వేల రూపాయలు పెంచాలని వారు డిమాండ్ చేశారు . ఎలాంటి కారణాలు లేకుండా అర్ధాంతరంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, నిరుద్యోగులపై రాజకీయ వేదింపులు మానుకోవాలని కోరారు.పెండింగ్లో ఉన్న వేతనాలు, బిల్లులు నెల నెలా సకాలంలో చెల్లించాలని, హెల్త్ కార్డులు, ఎక్స్ గ్రేషియా అవకాశం, పిఎఫ్, ఈయస్ఐ, పెన్షన్ సౌకర్యంతో పాటు గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు వాచ్ మెన్ లకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మొలకలచెరువు మండల కార్యదర్శి అంజనప్ప, మంజుల, హసీనా,నసీబ్ జాన్,హాజీరా, లక్ష్మి దేవి,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఇంటి ముందర ధర్నా చేయండి
టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 4,271 కోట్లు ఫీజు, వసతి దీవెన బకాయిలు పెట్టింది జగన్ ప్రభుత్వమే అని గత ప్రభుత్వంలో ఇవ్వవలసిన ఫీజు వసతి దీవెన ఇచ్చి ఉండి ఉంటే ఈరోజు ఇంత సమయం పట్టి ఉండేది కాదని ప్రజలు వైసిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి ముందు ధర్నా చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 6లక్షల మందికి చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వగా...దాన్నీ జగన్ ప్రభుత్వం రద్దు చేసి యువతకు ద్రోహం చేసిందన్నారు.యస్సిఆర్బీ నివేదిక ప్రకారం జగన్ పాలనలో 2,100మంది నిరుద్యోగులు ఆత్మహత్య పాలయ్యారన్నారు. ఏపీలో జగన్ హయాంలో పెట్టిన ఫీజు బకాయిలు రూ.4,271 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.2,832 కోట్లు వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు ,పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.450 కోట్లు ప్రస్తుత విద్యా సంవత్సరానికి రూ.788 కోట్ల... ఫీజులు నేరుగా కాలేజీలకు చెల్లించిన కూటమి ప్రభుత్వం అని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు చెల్లింపునకు ఆమోదం తెలిపిందన్నారు.ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో జగన్ ప్రభుత్వం బకాయిలు రూ.352 కోట్లు గుడ్లు-రూ.200కోట్లు, చిక్కీలు-రూ.60 కోట్లు బకాయిలు ఆయా, నైట్ వాచ్‌మెన్ వేతన బకాయిలు రూ.65.21 కోట్లు - క్లీనింగ్ మెటీరియల్స్ బకాయిలు రూ.22.69 కోట్లు అడిషనల్ మెనూ బకాయిలు రూ.3.90 కోట్లు....కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలలో 6.5లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించారన్నారు.యువత భవితను దెబ్బతీసింది జగనే...యువ పోరుతో దొంగాట.అన్నారు. యువపోరు పేరుతో మరోసారి యువతను మోసం చేసే జగన్నాటకం ఆడుతున్నారన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కడప వైవీయూ : వేమన విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరానికి విస్తృత స్పందన లభించింది. యోగివేమన విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల ఉత్సవంలో భాగంగా మంగళ వారం జాతీయ సేవా పథకం-9, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (రిమ్స్ -కడప) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం వై వి యు ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాధ రెడ్డి, కుల సచివులు ఆచార్య పి పద్మ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువత ప్రతి ఆరు మాసాలకు ఒకసారి రక్తదానం చేయవచ్చున్నారు. తద్వారా మరొకరికి ప్రాణదానం చేసినట్లన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. కుల సచివులు ఆచార్య పద్మ రక్తదానం చేసి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. 75 యూనిట్ల రక్తం వాలంటీర్స్ స్వచ్ఛందంగా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రాజేంద్ర, విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా.ఎన్. వెంకట్రామిరెడ్డి, జాతీయ సేవా పథకం-9 ప్రోగ్రాం ఆఫీసర్ డా కె.శ్రీనివాసరావు, విశ్వవిద్యాలయ డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి, వైద్య సహాయకులు రెడ్డి భాషా, వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఘనంగా పుట్టా రవికుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు పి.ఆర్.కె హాస్పిటల్ అధినేత పుట్టా రవికుమార్ జన్మదిన వేడుకలు మైదుకూరు ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ యాపరాల చిన్న టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు యాపరాల లక్ష్మీనారాయణ మరియు బురుగోళ్ల చిన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరమ్మ కాలనీ వాసుల సమక్షంలో పుట్టా రవికుమార్ జన్మదిన కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టడం జరిగింది.పుట్టా రవికుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమైన రామును పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి అమర్నాథ్,తవ్వ చంద్రఓబుల్ రెడ్డి, తప్పేట శ్రీధర్ రెడ్డి, చొక్కం సురేంద్ర, వెంకటేష్,సిరివెళ్ల రాజ్ కుమార్, గురు ప్రసాద్, విష్ణు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి సేవలో యాంకర్ శ్యామల

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని మంగళ వారం వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల కుటుంబ సమే తంగా దర్శించుకున్నారు. వీరికి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో సిబ్బంది ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఎనిమిదో తరం మనవడు శ్రీ వెంకటాద్రి స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం వారిని సన్మానించి నూతన సంవత్సర క్యాలెండర్‌ను తీర్థ ప్రసాదాలను అందజేశారు. బద్వేల్ జెడ్పిటిసి పోలిరెడ్డి, అమగం పల్లి ప్రభాకర్ రెడ్డి, ఆమగంపల్లి సర్పంచ్ సురేష్, బ్రహ్మంగారిమఠం వైఎస్ఆర్పి నాయకులు బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, యల్లటూరు శివారెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పార్టీ మండల అధ్యక్షుని కారుకి నిప్పు

దుండగుల దుశ్చర్య-ఉలికి పడ్డ మండలం

విశాలాంధ్ర-రామసముద్రం: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ ఇన్నోవా కారుకి సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు ఆయన తెలిపారు మండల కేంద్రమైన రామసముద్రం పంచాయతీ గుంతల పేట గ్రామంలో తన ఇంటి సమీపంలో చెట్టు కింద వాహనం నిలిపి ఉండగా అర్ధరాత్రి సమయంలో పెద్ద శబ్దం రావడంతో లేచి చూడగా కారు మంటల్లో కాలిపోతూ కనపడింది వెంటనే అగ్నిమాపక దళానికి సమాచారం ఇచ్చారు అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది సాక్షాత్తు అధికార పార్టీ అధ్యక్షుడు కారుకే నిప్పు పెట్టడం ప్రజల్లో తీవ్ర భయాందోళన రేకెత్తించింది ఒక్కసారిగా మండల ఉలిక్కిపడిందిపార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఈ దుశ్చర్యను ఖండించారు స్వచ్ఛందంగా మండల కేంద్రంలోని దుకాణాలు విజయకుమార్ గౌడ్ కి మద్దతుగా మూసివేశారు నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ ఎస్సై రవికుమార్ సంఘటన స్థలానికిచేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు క్లూస్ టీం కు సమాచారము ఇచ్చారు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను పట్టుకుంటామని తెలిపారు కేసును తీవ్రంగా పరిగణమిస్తున్నామని చెప్పారు ఎలాంటి వారైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు విషయం మండల వ్యాప్తంగా వ్యాపించడంతో ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి మండల పార్టీ అధ్యక్షునికి తమ మద్దతు తెలిపారు రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ తులసి ప్రసాద్ నాయుడు కొండూరు నారాయణరెడ్డి కిషోర్ గౌడ్ మెడికల్ స్టోర్ పెద్దిరెడ్డి ముని వెంకటస్వామి ఎంపీపీ కుసుమకుమారి వైకాపా కన్వీనర్ కేశవరెడ్డి వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి మాజీ కన్వీనర్ భాస్కర్ గౌడ్ బీసీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గెవన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు తెలిపారు ఇలాంటి చర్యలు మండలంలో ఎప్పుడు జరగలేదని పునరావృతం కాకుండా విష సంస్కృతికి చరమగీతం పాడాలని పోలీసులను కోరారు

యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కడప నగరంలోని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నివాస కార్యాలయం నందు కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు డివిజన్ ఇంచార్జీలు, కడప నగర జోన్ అధ్యక్షులు, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు ముఖ్య నాయకులు మహిళా నాయకురాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు కడప నగర మేయర్ కే సురేష్ బాబు ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి , డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి కూసాలు కదలాలి....విద్యార్థులకు మేలు జరగాలి. అనే నినాదంతో 12న యువత పోరు జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన విద్యార్థులను చదువుకు దూరం చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణమే కపట నాటకాలు కట్టి పెట్టాలని వారు హెచ్చరించారు. లేదంటే విద్యార్థులు తిరగబడడం ద్వారా తలెత్తే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం చేయడం వల్ల వారు చదువులు ఆపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని పర్యవసానం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంలో ఇంకా జాప్యం చేయకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే విషయమై మార్చి 12వ తేదీన జరుగనున్న యువత పోరును విద్యార్థులు, వారి తల్లిదండ్రులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-తొండూరు: తొండూరులో మంగళవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. గ్రామములో వెలసిన నవనారలక్ష్మి నరసింహస్వామి పంచమ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈ పోటీల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పోటీలను చూసేందుకు స్థానికంగా కాకుండా పక్కల గ్రామాల నుంచి విశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అనంతరం బండ లాగుడు పోటీల విజేతలకు నగదు పురస్కారాన్ని అందజేశారు. ప్రజలందరికీ నరసింహస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశిద్దాం.

ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తి

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలంలో 2024-25 రబీ సీజన్‌కు సంబంధించి ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తి చేసినట్లు వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయాధికారి రమేషులు తెలిపారు. మండల పరిధిలోని మురారిచింతల రైతు సేవా కేంద్రంలో మంగళవారం ఈ అంశానికి సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈపంట నమోదు జాబితా సామాజిక తనిఖీ కోసం రైతు సేవా కేంద్రాలల్లో జాబితా సిద్ధంచేశామన్నారు. ఈ జాబితాలను పరిశీలించి, రైతుల అభ్యంతరాలను స్వీకరించేందుకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. రైతులకు కీలక సమాచారం, రైతుల పేర్లు, సర్వే నంబర్లు, భూస్థల విస్తీర్ణం, సాగు విధానం మొదలైన వివరాలు నమోదు చేసిన పంట జాబితాలో పొరపాట్లు ఉంటే, ఈ నెల 18వ తేదీలోపు రాతపూర్వకంగా అభ్యంతరాలు సమర్పించాలని కోరారు. అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 22న తుది జాబితాను ప్రదర్శిస్తామన్నారు. తుది జాబితా ఆధారంగానే పంట నష్టపరిహారం, పంటల భీమా, సున్నా వడ్డీ పంట రుణాలకు అర్హత లభిస్తుందని వారు తెలిపారు. వ్యవసాయాధికారి రమేష్ మాట్లాడుతూ 1939 మంది రైతులు ఈ పంట నమోదు చేసుకున్నారన్నారు. మొత్తం 5281 ఎకరాల భూభాగానికి పంట నమోదు చేశామన్నారు. ఈ పంట నమోదు 97.6శాతం పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. రైతులు తమ వివరాలను త్వరగా పరిశీలించి, అవసరమైన దోషసవరణలు చేసుకోవాలని అధికారులు సూచించారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు గోపి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కమిటీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి స్పష్టంచేశారు. సింహాద్రిపురం మండలంలోని చెర్లోపల్లె పంప్‌హౌస్ వద్ద జలవనరులశాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆయన నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసుకుని ఆనందంగా ఉండాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అటు తాగునీరు ఇటు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

పేదల ఇళ్ల నిర్మాణాలకు అదనపు సహాయం

విశాలాంధ్ర-లింగాల: పేదలకు ఊరట కలిగేలా ఇళ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అదనపు సహాయం అందిస్తుందని హౌసింగ్ ఏఈ స్వర్ణలత తెలిపారు. లింగాల పంచాయతీ పరిధిలోని జగనన్నకాలనీని మంగళవారం ఆమెతో పాటు అసిస్టెంటు ఇంజనీర్ బాబులు పరిశీలించి, ఇళ్ల నిర్మాణంపై వారు లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు మరో ముందడుగు వేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేయడంతో పాటు, గృహ నిర్మాణానికి రూ.1.80లక్షలు సహాయం అందించారన్నారు. అయితే, ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది లబ్దిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని మధ్యలోనే ఆపివేయాల్సి వచ్చిందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి లబ్దిదారులకు రూ. 50,000 అదనంగా అందజేయనుండగా, ఎస్సీ, బీసీలకు రూ. 50,000, ఎస్టీలకు రూ. 75,000 మంజూరు చేస్తారన్నారు. ఈ ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యే అవకాశముందని, ప్రభుత్వ బిల్లులు కూడా సకాలంలో చెల్లిస్తారని వారు వెల్లడించారు. లబ్దిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని కోరారు. .

ఆరుగురు ఇన్చార్జి వీఆర్వోలుగా నియమాకం

జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని ఖాళీగా ఉన్న రెవెన్యూ విలేజ్‌లకు ఇన్చార్జిలుగా వీఆర్వోలుగా సచివాలయంలో పనిచేస్తున్న వారికి అదనపు సర్వేయర్లుగా పనిచేస్తున్న వారికి ఆ పంచాయతీలోనే అదనపు వీఆర్వోలుగా బాధ్యతలను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కల్పించారు. బ్రహ్మంగారిమఠం మండలంలో ఆరు పంచాయతీలలో విఆర్వోలుగా బాధ్యతలను కల్పించారు. వన్ సర్వేయర్‌గా పనిచేస్తున్న ధర్మతేజను వీఆర్వోగా, బాధ్యతలు పలుగురాళ్లపల్లె సర్వేయర్‌గా పనిచేస్తున్న అదనపు బాధ్యతలుగా విఆర్ఓగా ఓబులేసు, రేకలకుంట పంచాయతీ వన్ సర్వేయర్‌కు అదనపు వీఆర్వోగా బాధ్యతలు పవన్ కళ్యాణ్, రేకలకుంట 2, తరుణ్, చౌదరివారిపల్లె, రామచంద్ర బాధ్యతలను కల్పించినట్లు బ్రహ్మంగారిమఠం మండలంలో ఖాళీగా ఉన్న వీఆర్వోలకు ఇన్చార్జి బాధ్యతలను కల్పించినట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇన్చార్జిలుగా నియమించడం జరిగిందని బ్రహ్మంగారిమఠం ఇన్చార్జి తహశీల్దార్ జాన్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ రిసర్వే డిప్యూటీ తాహశీల్దార్ సాంబశివారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన



విశాలాంధ్ర- పీలేరు :-జరుగుతున్న అసెంబ్లీ సమావేశంల్లలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నియోజకవర్గ అభిరుద్ధి, పలు సమస్యలపై ప్రస్తావన తెచ్చారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు 27,000 వేల మంది ఉన్నారని చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని వాళ్లకు వేతనాలు పెంచి ఇవ్వాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మంగళవారం అసెంబ్లీలో కార్మికుల పట్ల తమ వాణిని వివరించారు.పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాలు తొలగించడం, మురికి కాలువలు పూడికలు తీయడం, ప్రధాన రహదారులు వీధులు ఊడ్చడం, ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించడం, వీధిలైట్లు వెలిగించడం, నీటి సరఫరా లాంటి కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సౌకర్యాలకు పని చేస్తూ చాలీ చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఆయన అన్నారు.

ఉపాధ్యాయులను భయబ్రాంతులకు గురి చేయవద్దు

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ కూసెట్టి పాల కొండయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామ మోహన్

విశాలాంధ్ర - మైదుకూరు : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న మోడల్ స్కూల్స్ పై విద్యా కమిటీల ద్వారా ఎస్ ఎం సి తీర్మానాలు తీసుకు రావాలని, అలా కాని పక్షంలో మీరు కలెక్టర్ చాంబర్ వెళ్ళి రెండు పేజీల వివరణ ఇచ్చుకోవలసి వస్తుందని మైదుకూరు మండల విద్యాశాఖాధికారి అనడం, పాఠలల ప్రధానో పాధ్యాయులను మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయలను భయబ్రాంతులకు గురి చేయడం తగదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టి యు తీవ్రంగా ఖండిస్తోంది. మోడల్ పాఠశాలలను నూతముగా తీసుకు రావడం కొరకు కొన్ని పాఠశాలలు మూత పడే అవకాశం ఉన్నదని,తద్వారా బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరం అయ్యే అవకాశం కలదని తెలిపినారు.పాఠకాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీల సమావేశాలు నిర్వహించిన తర్వాత వారి-అభీష్టం మేరకు ఏదైతే తీర్మానం చేస్తారో వాటిని పరిగణనలోనికి తీసుకోవాలని తెలిపినారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీలు విలీనం కావడానికి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ, ఉపాధ్యాయుల పై ఒత్తిడి తెచ్చి అనుకూలంగా తీర్మానాలు తీసుకొనిరావాలని భయబ్రాంతులకు గురిచేయడం తగదని తెలిపినారు. ఈ విలీన ప్రక్రియలో హైవేలు, వాగులు వంకలు, చెరువులు తదితరమైనవి అడ్డుగా వున్న పక్షంలో వాటిని విలీనానికి తీర్మానించకూడదు అన్నారు. తర్వాత ఎం ఈ ఓ పద్మలత, నరహరి శర్మకి వినతి పత్రం అందజేశారు. జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ జి.మల్లేశ్వరరెడ్డి, ఎస్టియు నాయకులులు కె. వెంకటేశ్వర్లు, రవీంద్రారెడ్డి, బి.కె సురేష్, ఎం.మునెయ్య మీర్ సాబ్, ఎస్ టి యు నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడపలో గంజాయి అలర్ట్ ప్రకటించాలి

మద్దిలేటిపై దాడి చేసిన అల్లరి మూకలను అరెస్టు చేయకపోతే ఆందోళన చేస్తాం
గంజాయిని అరికట్టడంలో పోలీసుల వైఫల్యం -గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలో గంజాయి విక్రయ వినియోగంపై అలర్ట్ ప్రకటించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి జి మద్దిలేటి పై దాడి చేసిన అల్లరిమూకలను అరెస్ట్ చేయకపోతే ఆందోళన చేస్తామని మంగళవారం స్థానిక రిమ్స్‌లో చికిత్స పొందుతున్న మద్దిలేటిని పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో గంజాయి విక్రయ వినియోగాలు ఇదేచ్ఛగా సాగుతున్నాయని దీనిపై అసెంబ్లీలో కూడా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ప్రస్తావన చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. గంజాయి మత్తులో అల్లరి మూకలు ఒంటరిగా ఉన్న మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడడం వంటి ఘటనల నేపథ్యంలోనైనా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఇటీవల కాలంలో నగరంలోని ప్రధాన రోడ్లలో, పట్టణ శివారులలో టీ కేఫ్ సెంటర్లు అల్లరి బోకులకు అడ్డాలుగా మారిపోయాయి అన్నారు. గంజాయి విక్రయ దారులపై ఉక్కు బాధ మోపాల్సిన అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మొరపెట్టుకున్న పట్టించుకోని అధికారులు సామాన్య ప్రజల విజ్ఞప్తులు పట్టించుకుంటరా ప్రశ్నించారు. సోమవారం స్థానిక సాక్షి కార్యాలయం సమీపంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి జి. మద్దిలేటి తమ్ముడు మల్లికార్జునతో కొంతమంది అల్లరి మూకలు గొడవ పడుతున్నారని పోయిన మద్దిలేటిపై గంజాయి తాగిన మత్తులో అల్లరి బోకులు దాడి చేసి గాయపరిచారు అన్నారు. ఇది జరిగి 24 గంటలు అవుతున్న ఇంతవరకు నిందితులను అరెస్టు చేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

పోలీస్ స్టేషన్లో పంచాయతీలు అరికట్టాలి

శాంతిభద్రతలను కాపాడి, ప్రజల మాన ప్రాణాలను రక్షించాల్సిన రక్షకభట కేంద్రాలు ప్రజా విజ్ఞప్తులను పూర్తిగా పక్కనపెట్టి కొంతమంది సివిల్ పంచాయతీలకు కేంద్రాలుగా మారుస్తున్నారని అభియోగాలు ఉన్నాయన్నారు. నగరంలో ఉన్న పంచాయతీలన్నీ ఒక డబల్ స్టార్ పోలీస్ అధికారి చూస్తున్నారన్న ఆరోపణలు పదేపదే వస్తున్నాయని గత ప్రభుత్వంలో త్రిబుల్ స్టార్ అధికారి ఏ విధమైన వ్యవహారం నడిపాడో అదే తరహాలో డబల్ స్టార్ అధికారి నడిపిస్తున్నాడు అన్న ఆరోపణల నేపథ్యంలో ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని తక్షణం కడప నగరంలో గంజాయి అలర్ట్ ప్రకటించి ప్రత్యేక డ్రైవ్ టోల్ ఫ్రీ నెంబర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గంజాయి విక్రయ వినియోగదాలపై మత్తు ఇంజక్షన్లపై ఉక్కు పాదం మోపకపోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కేసి బాదుల్లా పాల్గొన్నారు.

ఆలయాల విధ్వంసాలపై విచారణ జరిపించండి

మండలి చైర్మన్‌కు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్ర- పులివెందుల: గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా హిందూ దేవాలయాలు, హిందూ ధార్మిక సంస్థలపై జరిగిన విధ్వంసాలపై సమగ్ర విచారణ జరిపించి అందుకు పాల్పడిన దోషులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మండలి చైర్మన్‌కు విజ్ఞప్తిచేశారు. ఏపీ అంతటా మొత్తం 286 సంఘటనలు జరిగాయని ఆయన గణాలకాంతో సహా చైర్మన్‌కు వివరించారు. ఇంత పెద్ద మొత్తంలో హిందూదేవాలయాలపై దాడులు, విధ్వంసాలు జరిగినా అప్పటి వైసిపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. అదేదో తేలిగ్గా తీసుకుని అదంతా ఆకతాయిలు, తాగుబోతుల పని అంటూ తేలిగ్గా తీసుకోవడం బాధిస్తోందన్నారు. దేవాలయాల విధ్వంసాలపై మండలిలో ప్రస్తావించిన వివరాలిలావున్నాయి. క్రీ.శ.712వ సంవత్సరంలో మహ్మద్‌ఖాసిం హిందూ దేవాలయాలపై దాడులు పాల్పడ్డారన్నారు. ఆంగ్లేయుల పాలనలో కూడా హిందూ దేవాలయాలపై జరిగిన దాడులు తక్కువే అన్నారు. ఆలయాల్లో ఉండే సంపదను దోచుకునేందుకు ధనరాసుల కోసం దాడులు చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలలో ఆంధ్రప్రదేశ్‌లోని హిందూ దేవాలయాలపైన విశృంకలంగా దాడులు చేశారన్నారు. విజయవాడలో కనకదుర్గమ్మ ఆలయంలో విగ్రహాలు చోరి చేసినా అలాగే అంతర్వేదిలో రథాన్ని తగులబెట్టినా దానికి కూడా సవాలక్షా కారణాలు చెప్పి గత ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేసిందన్నారు. ఒక్క పిఠాపురంలోనే 12 దేవాలయాలపై దాడుల సంఘటనలు జరిగాయన్నారు. చివరికి తిరుమల వెంకన్న స్వామి పరకామణినికి కూడా దోపిడీకి ప్రయత్నించారని ఆరోపించారు. అనేక దాడులు జరిగినా ఎన్ని కేసులు నమోదు చేశారు. ఆ కేసుల స్థితి గతులను వివరించాలని ఆయన చైర్మన్‌కు విజ్ఞప్తిచేశారు. దేవాదాయశాఖ మంత్రి స్పందిస్తూ గత ప్రభుత్వ హయంలో హిందూ దేవాలయాలపై చోటు చేసుకున్న సంఘటనలకు సంబంధించి సుమారు 32 కేసులు నమోదుయ్యాయన్నారు. అంతర్వేది రథం తగులబెట్టిన సంఘటనలో అక్కడి ఒక తేనెతెట్టకు నిప్పంటిస్తే ఆ దిశగా రథం దహనమైనట్లు, అది కూడా ఒక మతిస్థిమితంలేని వ్యక్తి పాల్పడినట్లు గత ప్రభుత్వం కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రి వివరించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన విధంసాలపై కూటమి ప్రభుత్వం తప్పక చర్యలు తీసుకుంటుందని సభలో మంత్రి హామీనిచ్చారు.

స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన ఆర్డిఓ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్ర పరిధిలోని సోమిరెడ్డి పల్లె పొలం సర్వేనెంబర్ 467 మొత్తం స్థలం పది ఎకరాల ఐదు సెంట్లు విస్తరణ స్థలం ఉందని స్మశాన వాటిక కేటాయించిన స్థలాన్ని ఆక్రమణ జరిగిందని ప్రజల ఆరోపణల మేరకు బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ మంగళవారం స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలన చేశారు. మండలంలో ఎక్కువ ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురి అవుతున్నా యని వాటిని చూస్తామని స్థలం పది ఎకరాల ఐదు సెంట్లు ఉందని ప్రస్తుతం 3.33 సెంట్లు ఉందని రికార్డును పరిశీలన చేసి 6,72ఎకరాల సెంట్లు రికార్డు త్వరలో పరిశీలన చేస్తామని కుల మతాలకు తేడా లేకుండా అందరికీ స్మశాన వాటికను కేటాయించడం జరిగిందని స్థలాన్ని అక్రమాలను గురి కాకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆర్డిఓ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్ జాన్సన్, మండల సర్వేయర్ దేవరాజు, సచివాలయం సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

1001 సర్వే నెంబర్ ప్రాంతాన్ని సందర్శించిన డిఎస్పీ

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : రంగసముద్రం పంచాయితీలోని సర్వే నెంబర్ 1001 లో కొంతమంది ఆ స్థలం మాదే అని, అందుకు సంబంధించిన హక్కులు మాకే వున్నాయని, ఆధారాలు కూడా వున్నాయని అక్కడ చాలా కాలం నుంచి నివాసం ఉంటున్న ఎరుకల కులస్తులను అడ్డుకోవడం జరిగింది. ఈ విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని కర్రలతో, రాళ్ళతో, కారం పొడితో కొట్టుకోవడం తెలిసిన విషయమే. ఈనేపథ్యంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ మంగళవారం దాడి జరిగిన ప్రాంతాన్ని సందర్శించి ఇరువైపులా విచారణ చేయడం జరిగింది. డిఎస్పి వెంట సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి వున్నారు.